# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 235 (కాంప్లిమెంటరీ కాపీ) 14-5 - 2024 పేజీలు : 14

Digital Edition



ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. బీజేపీ కూ డా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చు కోవాలన్నారు.

# 336 పోటీ చేస్తే 400 సీట్ల సాధ్యమేలా?

- ఇండియా కూటమిదే అధికారం
- దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోంది
- ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై ఏపీలో కూటమి ఎందుకు చెప్పడం లేదు
- కొడంగల్‌లో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో





# దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర ... కేసీఆర్..

**సిద్దిపేట,**

సిద్దిపేట జిల్లా చింతమడకలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలింగ్ బాగా జరుగుతోందన్నారు. 65 శాతానికి మించి పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర అవుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ రాకతో చింతమడకలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు అభివాదం చేస్తూ తిరుగు పయనం అయ్యారు.

# సజావుగా ముగిసిన పోలింగ్



2వ పేజీ

- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ
- 65 శాతం వరకు నమోదయ్యే ఛాన్స్
- హైదరాబాద్‌లో అతి తక్కువగా పోలింగ్ నమోదు
- అమరచింతలో మొరాయించిన ఇవిఎంలు




తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ కేంద్రాల్లో 6 గంటలలోపు నిల్చున్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు మినహా సజావుగా పోలింగ్ కొనసాగింది. కాగా వనపర్తి జిల్లా అమరచింత జెడ్పీ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్ 228/77లో



ఈవీఎంలు మొరా యించాయి. రెండు గంటలుగా ఈవీఎంలు పని చేయకపోవడంతో ఓటింగ్‌ను నిలిపివేశారు.


# ఎపిలో ఈసారి భారీగా పెరిగిన పోలింగ్ శాతం

ఎన్నికల సరళిపై ఏపీ సీఈవో ఎంకే మీనా వెల్లడి



**అమరావతి,**

ఎపిలో రీపోలింగ్ అసవరం లేదని,. ఎక్కడా అలాంటి డిమాండ్లు కూడా రాలేదని ఏపీ సీఈవో ఎంకే మీనా వెల్లడించారు. గత ఎన్నికల పోలింగ్ శాతం కంటే ఈ సారి పోలింగ్ శాతం పెరుగుతుందని ఆశిస్తున్నామని, ఇప్పుడే పోలింగ్ శాతం చెప్పలేమన్నారు. ఎక్కడా రీ-పోలింగ్ అవసరం లేదని భావిస్తున్నామని ఆయన చెప్పారు. స్క్రూట్నీ తర్వాతే రీ-పోలింగ్ విషయంలో నిర్ధారిస్తామన్నారు. రీ-పోలింగ్ కోసం ఎలాంటి రిక్వెస్టులు రాలేదన్నారు. ఏపీలో ఇంకా 3500 పోలింగ్ స్టేషన్లల్లో పోలింగ్ జరుగుతోందని ఏపీ సీఈవో ఎంకే మీనా వెల్లడించారు.



2వ పేజీ

# పోలింగ్ బహిష్కరించిన పలు గ్రామాల ప్రజలు

# సిఎం పదవి నుంచి తొలగించాలనడం అవివేకం

### కేజ్రీవాల్‌కు వ్యతిరేక పిటిషన్‌పై సుప్రీం వ్యాఖ్య

**న్యూఢిల్లీ,**

కేజ్రీవాల్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని వేసిన పిటిషన్‌ని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇటీవలే బెయిల్‌పై బయటకి వచ్చారు. అయితే జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొంటూ కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీం తలుపు తట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌ని సీఎం పదవి నుంచి తొలగించాలని అడిగే చట్టపరమైన హక్కు పిటిషనర్‌కి లేదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.



2వ పేజీ

# జగన్‌కు అనుకూలంగా ఫలితాలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# 22 మంది బిలియనీర్లకు మోదీ సర్కార్ దాసోహం : రాహుల్ గాంధీ

**హైదరాబాద్,**

నరేంద్ర మోదీ ప్రభుత్వం 22 మంది బిలియనీర్లను పెంచిపోషిస్తే తాము కోట్లాది పేద మహిళలను లక్షాధికారులుగా తయారు చేస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను పోటీచేస్తున్న రాయ్‌బరేలిలో రాహుల్ సోమవారం ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. జూన్ 4న దేశంలో పేదలందరి జాబితాను సిద్ధం చేసి ప్రతి కుటు ంబంలోని ఓ మహిళను ఎంపిక చేసి వారి బ్యాంక్ ఖాతాలో ఏటా రూ. లక్ష జమ చేస్తామని చెప్పారు.మోదీ సర్కార్ బడా పారిశ్రామి కవేత్తలకు దేశ సంపదను దోచిపెడుతోందని దుయ్యబట్టారు. కాగా దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల నాలుగో దశ పోలింగ్ కొన సాగుతోంది. మధ్యాహ్నం 1 గంట వరకూ 40.3 శాతం పోలింగ్ నమోదైంది.



# పోలింగ్ బహిష్కరించిన పలు గ్రామాల ప్రజలు

హైదరాబాద్,

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే రాష్ట్రంలోని పలు గ్రామాల ప్రజలు సోమవారం జరుగుతున్న పోలింగ్‌ను బహిష్కరించారు. తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదంటూ.. ఆ యా గ్రామాల ప్రజలు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు.నాగర్ కర్నూలు మండలంలోని బల్మూర్‌లో మైని ంగ్‌కి ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆ క్రమంలో పోలింగ్‌ను బహిష్కరించినట్లు వారు తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం రాయమాదారంలో గ్రామస్తులు సైతం పోలింగ్‌ను బహిష్కరించారు. ఎన్ఎస్పీ కాలువపై వంతెన నిర్మించలేదని వారు ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బహిష్కరించినట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా యాద్రాద్రి జిల్లా పోచంపల్లి మండలంలోని కనుముక్కల గ్రామస్తులు ఈ ఎన్నికలను బహిష్కరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా ధాన్యం తడిసిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసినా.. వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికలను బహిష్కరించినట్లు వారు స్పష్టం చేశారు. అయితే తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇస్తే.. ఓటు వేసేందుకు తామంతా సిద్దమని కనుముక్కల గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు.



# 336 పోటీ చేస్తే 400 సీట్ల సాధ్యమేలా?

## ఇండియా కూటమిదే అధికారం

## దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోంది

## ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై ఏపీలో కూటమి ఎందుకు చెప్పడం లేదు

## కొడంగల్‌లో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 33.5 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. బీజేపీ కూ డా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి. ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చు కోవాలన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు. బీజేపీ 336 సీట్లలో



మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యం? అని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని ప్రశ్నించారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారన్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతోంటే మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నా రు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్ని బట్టి తెలుస్తోం దన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోంద న్నారు. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవ న్నారు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవన్నారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదన్నారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందన్నారు. ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్ లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదని రేవంత్ రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్ కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్ పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ కూడా కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్











## కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్ రెడ్డి

## రామ్‌నగర్‌లో గవర్నర్ దత్తాత్రేయ









## దంపతుల ఓటు

## చింతమడకలో ఓటేసిన కెసిఆర్ దంపతులు

## ఓటేసిన మంత్రులు, ఎమమెల్యేలు, అభ్యర్థులు, సినీ ప్రముఖులు

హైదరాబాద్,

తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.. ఉదయం వాతవారణం కొంత ప్రశాంతంగా చల్లగా ఉండడంతో ఓటర్లు వెంటనే బయటకు వచ్చి ఓటేశారు. ప్రముఖులంతా ముందే వచ్చి ఓటేశారు. చింతమడకలో కెసిఆర్, రామ్‌నగర్‌లో దత్తాత్రేయ, జూబ్లీహిల్స్‌లో సినీ ప్రముఖులు, కొడంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి, ఆయా ప్రాంతాల్లో మంత్రులు, అభ్యర్థులు ఓటేశారు. ప్రజలు కూడా గతంతో పోలిస్తే కొంత ఆసక్తిగా ముందుకు వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంత్రులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు అనేది సామాన్యుల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నేతలు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై సీఈవో వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ పేరును ప్రస్తావించడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. పోలింగ్ రోజు వ్యక్తుల పేర్లు ప్రస్తావించడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డిపై ఉల్లంఘన కేసు నమోదు చేయాలని ఈసీని కాంగ్రెస్ కోరింది. కాగా సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతోంది.ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుంటున్నారు. ఎండలు, వర్షం భయం కారణంగా.. త్వరగా ఓటేస్తే మంచిదని అభిప్రాయపడుతున్న జనాలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధిలో మెగాస్టార్ చిరంజీవి, అల్లూ అర్జున్,



ఎన్టీఆర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులు, ఇతర ప్రముఖులంతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్టీఆర్, అల్లూ అర్జున్, చిరంజీవి దంపతులు, డైరెక్టర్ తేజ ఇతర ప్రముఖులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాని చేరుకుని ఓటు వేశారు. ఓటర్ స్లిప్పులు పరిశీలించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని చెప్పారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదు చేశామని.. సీఎం రేవంత్ పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో పోలింగ్ ప్రశాంతంగా సాగుతుందని.. ఒంటిగంట వరకూ రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. కొన్ని నియోజకవర్గాల్లో 50 శాతం ఓటింగ్ నమోదైనట్లు చెప్పారు. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళల బురఖా తొలిగించి పరిశీలించడంపై అభ్యంతరం తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. జనగామలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. యువజన కాంగ్రెస్ నేత ప్రశాంత్ రెడ్డి పోలింగ్ సరళి చూసేందుకు రాగా.. బీఆర్ఎస్ ఏజెంట్ అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే పల్లా రజాఏశ్వర రెడ్డి అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రామ్ నగర్ లో ఉన్న జీవి హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 234 లో తమ ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని, ఓటుతో మార్పు తేవచ్చని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.





## కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ అన్న మరియు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబం సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు మాత్రమే కాదు అందరి బాధ్యత అని అన్నారు. ప్రతీ ఓటరు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి ఆయన అన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి దంపతులు



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం/ తిరుమలగిరి

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం,తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామంలో భారత పార్లమెంట్ లోక్ సభ(ఎంపీ) సాధారణ ఎన్నికల్లో భాగంగా కొంపల్లి ఉన్నత పాఠశాలలో(పోలింగ్ బూత్ ) నందు ఓటు హక్కును వినియోగించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మరియు వారి సతీమణి వీణ మరియు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వారికి సహాయచర్యలు అందించిన వోడితల ప్రణవ్





ప్రజాగొంతుక ప్రతినిధి/జమ్మికుంట న్యూస్

జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో ని మూల మలుపు వద్ద చెట్టును కారు ఢీ కొట్టిన ఘటన లో భార్యభర్తలకు తీవ్రగాయాలయ్యాయి.వరంగల్ నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం బేగంపేటకు గ్రామానికి ఓటు వేయడానికి వెళుతున్న శ్రీనివాస్-రమ దంపతుల కారు తనుగుల గ్రామంలోని మూలమలుపు వద్ద చెట్టుని డీకొట్టింది.కారు లో ప్రయాణిస్తున్న భార్యభర్తలతో పాటు చిన్న పాప కి గాయాలయ్యాయి.ఆ సమయం లో వావిలాల నుండి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ప్రమాదం లో గాయపడిన వారికి సహాయక చర్యలు అందించి 108 కాల్ చేసి అంబులెన్స్ లో బాధితులను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మలిదశఉద్యమకారుడు కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకటరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం / హాలియా

నల్లగొండ గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% హాలియా మున్సిపాలిటి భారత పార్లమెంట్ లోక్ సభ ఎంపి సాధారణ ఎన్నికల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా165 పోలింగ్ బూత్ నందు ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి- గంగ భవాని దంపతులు.

## ఓటు హక్కు వినియోగానికి పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్న ఓటర్లు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1:00 గంటలకు 49.31 శాతం పోలింగ్ నమోదైనట్లు మెహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో పినపాక 49.82%, భద్రాచలం 49.54%,ఇల్లందు 47.58%, ఖమ్మం పార్లమెంటు పరిధిలో కొత్తగూడెం 47.60%, అశ్వరావుపేట 53.63% నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు.నాలుగు గంటలకల్లా75% ఓట్లు పోలయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.ఓటర్లు ఓటు హక్కు వినియోగానికి పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారని,ఓటు హక్కు వినియోగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

## కుటుంబంతో కలిసి ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్



భువనగిరి మే 13 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా లోని రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో సిపిఎం అభ్యర్థి తమ కుటుంబంతో కలిసి సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## వలిగొండలో ఓటు వేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మే 13 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు

## పోలింగ్ బూత్లను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా /నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లోఎంపి ఎలక్షన్లో భాగంగా అనుముల లోని 157,158,159 పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షిస్తూ మున్సిపాలిటీ నుండి అందించే సదుపాయాల్లో ఎలాంటి అంతరాయం కలగవద్దని మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమములో హాలియా మున్సిపల్ కమిషనర్ యం డి మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజ ప్రాంతాలలో ఓటింగ్ శాతం అధికం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓ హక్కును ప్రశాంతంగా వినియోగించుకుంటున్నారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఏ ఎస్ పి పరితోజ్ పంకజ్ ఓ ఎస్ డి సాయి మనోహర్ మండలంలోని అత్యంత సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో గట్టి కట్టదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. మండల కేంద్రంలో కంటే ఉంజుపల్లి.తిప్పాపురం.పెద్ద ముసలేరు మారుమూల గిరిజన గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం అధికంగా కనబడుతుంది. ఉదయం ఏడు గంటల నుంచే గిరిజనులు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గిరిజనులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం అరణ్య మార్గం గుండా సుమారు ఐదు ఆరు కిలోమీటర్లు నడిచి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యంత సమస్య త్మకమైన పోలింగ్ కేంద్రాలను ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఓ ఎస్ డి సాయి మనోహర్ సందర్శించి ప్రజల ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న చైర్మన్ వెన్ రెడ్డిరాజు దంపతులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో పోలింగ్ బూత్ లో ఓటు వేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు.దంపతులు.వారు మాట్లాడుతూ భారతదేశసార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ భారత రాజ్యాంగము నాకు కల్పించినటువంటి ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా నిర్భయంగా నా ఓటు నేను వేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటు హక్కును,వినియోగించుకోవాలని తెలియజేశారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఆక్రమంలో బూర్గంపహాడ్ మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు అనంతరం మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా నడుస్తుందని అన్నారు. అలాగే బూర్గంపహాడ్ మండలంలో ప్రశాంతంగా ఓటర్లు ఓటు వినియోగించుకుంటున్నారని ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు.

## దేవుని చిత్తప్రకారము తప్పనిసరిగా

# మంచి మానసిక స్వభావమును కలిగి ఉండవలెను

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

మనము బైబిలు ఎందుకు చదువుతాము? దానిద్వారా మనము ఎటువంటి ఆశీర్వాదములు పొందుతాము? ఇటువంటి మానసిక స్వభావమునే అనేకమంది క్రైస్తవులలో కనుగొంటాము. ఇంకా మరి కొంత మంది బైబిల్ పండితులు కావాలి అనే కోరిక వారి మానసిక స్వభావములో కలిగి ఉంటారు. అతి కొద్దిమంది లేఖనములలోని దేవుని చిత్తమును కనుగొనుటకు మరియు వారి జీవితములలో వాటిని నెరవేర్చి దేవుని మహిమపరచుటకు బైబులులోని లేఖనములను ఆసక్తితో చదివెదరు.

మనం దేనికొరకు ప్రార్థన చేస్తాము? ప్రత్యేక ఆశీర్వాదములు కొరకు ఎక్కువగా మనం ప్రార్థన చేసెదము. వారిలో అతి కొద్దిమంది విశ్వాసులు వారి దేశములో దేవుని పరిచర్య విస్తరింపబడవలెనని మరియు దేవుని నామము మహిమ పరచబడాలని ఎంతో ఆసక్తితో ప్రార్థన చేయుదురు. మనము ఉపవాసం ఉండి ప్రార్థన చేస్తున్నప్పటికీ కూడా. అయితే మనము ఏ ఉద్దేశంతో ఉపవాసము చేస్తున్నాము? ఆ ఉద్దేశ్యమును మనము ఎప్పుడైనా కనుగొన్నామా మనలను మనము పునర్విమర్శ చేసికొని నట్లయితే మనం ఏమి కోరుకుంటున్నామో ఆ ఉద్దేశ్యమును మనం కనుగొనవచ్చు.బహుశా మన కోరిక పరిశుద్ధాత్మచే నింపబడటం అనే ఆత్మీయ కోరికను కలిగి ఉండవచ్చు. అయితే నేను తప్పక దేవునిచే బహుగా వాడబడవలెననే స్వార్థపూరితమైన ఆ మానసిక ఉద్దేశ్యము యొక్క ఆ కోరిక మరియు దేవుని పరిచర్య ఎవరి ద్వారా అయినా సుసంపన్నం అవ్వాలని విశాల హృదయం యొక్క ఉద్దేశ్యము కాదు. మనం కోరుకున్నది మంచి అయినప్పటికీ మనంచూసే స్వార్థపూరితమైనదే దానిలోని స్వార్థము.



మనము ఎందుకు పాటలు పాడుచున్నాము? అనేకమంది తలాంతులు కలిగిన గాయకులు ఒంటరిగా పాటలు పాడుదురు. అయితే వారిలో ఎంతమంది నేను నా కొరకు ఎటువంటి ఘనతను కోరుకొనుటలేదు కానీ దేవుని మహిమను మాత్రమే నేను కోరుకొనుచున్నాను అని యధార్థముగా చెప్పగలరు. మీరు ఆవిధముగా చెప్పగలరా? మన మనస్సులో ఎక్కడైతే ఉద్దేశ్యములు సంపూర్ణముగా సరి చేసుకొనవలెనో అక్కడ మనము పశ్చాత్తాప పడవలెను.

ప్రార్థన:మా పరలోకపు తండ్రీ,మా మంచి ఆత్మీయ కార్యములలో మా స్వార్థపూరితమైన మానసిక ఉద్దేశ్యము కూడా కలిసి పోయినది. దయచేసి దేవుని చిత్త ప్రకారమైన మానసిక ఉద్దేశ్యమును మాకు అనుగ్రహించండి. ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రీ.ఆమేన్.రచయిత జాక్ పూనెన్

## ఓటు హక్కు వినియోగించుకున్న వైస్ ఎంపీపీ

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం:




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించి టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



## రెక్కల కష్టం వర్షార్పణం.

# కన్నీటి పర్యంతమవుతున్న అన్నదాతలు



తడిచిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలినష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 13/06/24

శాయంపేట మండలంలో పలు గ్రామాల్లో అకాల వర్షం వల్ల రైతన్నలు బెంబేలు. అకాల వర్షంతో భారీగాపంట నష్టం అయింది.తద్వారా అన్న దాతలు విలవిల పోతున్నారు వేలాది ఎకరాల్లో పంటలు నీటిపాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటే రైతన్నలు వేడుకుంటున్నారు ఈదురు గాలులతో వాన రైతులకు కడగండ్లు మిగిల్చాయి వేలాదికరాల్లో పంటలు దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని చేతికొచ్చిన పంట నీటిపాలు కావడంతో పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామాల్లో అకాల వర్షానికి నీటమునిగిన వరి చేనులు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరబోస్తున్న ధాన్యం పత్తిపాక వసంతాపూర్ గంగిరేనిగూడెం సూర్య నాయక్ గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షానికి తడిచి ముద్దయింది. ఇక కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది పలుచోట్ల కవర్లను కప్పి అన్నదాతలు కాపాడుకునే ప్రయత్నం చేశారు కానీ రెక్కల కష్టం వర్షార్పణం జరిగింది. వర్ష కావడంతో అన్నదాతలు కలత చెందారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు

సుధీర్ కుమార్ మెజారిటీతో గెలవబోతున్నారు

సీనియర్ నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ శాయంపేట 13/0/05/23



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ మెజారిటీతో గెలవబోతున్నారు అని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని బిఆర్ఎస్ గెలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు..

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు




ప్రజా గొంతుక న్యూస్ : శాయంపేట 13/05/24హనుమకొండ జిల్లా

శాయంపేట మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శాయంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీఐ రంజిత్ రావు ,ఎస్సై ప్రమోద్ కుమార్ లు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.విరామం లేకుండా మండలంలోని ఎన్నికల కేంద్రాల చుట్టూ తిరుగుతూ ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు కృషి చేశారు.వికలాంగులకు ,వృద్ధులకు తమ ఓటు వేసేందుకు పోలీస్ శాఖ తనవంతు కర్తవ్యం సక్రమంగా పూర్తి చేశారు. సహాయంగా వాలంటరీ నియమించి తగిన సదుపాయాలను ఓటర్లకు కల్పించారు.


## ఓటింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సతీమణి బాన్ని దేవి



**కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మే 13 (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు):**

మాడ్గుల మండలంలోని అవురుపల్లి తో పాటు వివిధ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి సతీమణి బాన్ని దేవి, ఇందిరా శోభన్,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అవురుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నారాయణ గౌడ్, యాదయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, అలువాల వెంకటయ్య గౌడ్, శ్రీరాములు, శ్రీనివాస్ గౌడ్,హరిమోహన్ గౌడ్ మండలంలోని వివిధ గ్రామాలలోని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సానికి నేలకొరిగిన ఇండ్ల పై కప్పులు



ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను కోరుతున్న బాధితులు

ప్రజా గొంతుక న్యూస్ : శాయంపేట 13/05/24

శాయంపేట మండలం చుట్టుపక్కల గ్రామాలలో ఒకవైపు ఎండ తీవ్రత చూపిస్తూనే ఈ ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో పిడుగుల శబ్దంతో వాన బీభత్సానికి ఇండ్ల పైకప్పులు 100 గజాల దూరంలో ఎగిరిపోయాయి వివరాల్లోకి వెళితే పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి శ్రీను, గజ్జి సరోజన, గజ్జి సందీప్ కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు ఈ సందర్భంగా నిన్న రాత్రి గాలి వాన బీభత్సానికి గాలి మరియు కుండపోత వర్ష ప్రభావం ఎక్కువ కావడంతో వీరి యొక్క ఇంటి పైకప్పులు రేకులు ఎగిరి కింద పడి పగిలిపోయాయి ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు తడిసినవి గజ్జి శీను ఇంట్లో మూడు బస్తాల బియ్యం తడిసి ముద్దగా మారాయి ప్రతి ఇంట్లో ఆస్తి నష్టం వాటిల్లినది ఈ సందర్భంగా బాధితులు తమ గూడు వెళ్ళబోసుకుంటూ రోదిస్తున్నారు మమ్మల్ని ప్రభుత్వం తరఫున సహాయం అందజేయాలని బాధితులు అధికారులను కోరుకుంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఓటర్ అనే నేను త్రికరణ శుద్ధిగా ఓటు వేస్తాను.

ప్రజా గొంతుక న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



శాసనంద్వారానిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, జిల్లా విధేయతను చూపుతానని, దేశ సౌర్వాబౌమాధికారాన్ని, సమగ్రతనుకాపాడటానికి, ఒక ఓటరుగా, నా కర్తవ్యమైన " ఓటు" ను శ్రద్ధతో,అంతఃకరణశుద్ధితో,భయంగాని, పక్షపాతంతోగాని,రాగద్వేషాలు గాని, లేకుండా, నోటుకు, మద్యానికి , కులానికి, మతానికి, సంక్షేమపథకాల ఏరకి కూడాలొంగకుండావివేచన, విచక్షణా జ్ఞానంతో రాజ్యాంగంనాకుకల్పించినఅత్యద్భుతమైన అవకాశంఅయినటువంటి ఓటు హక్కు ను 13 మే 2024 సోమవారం వినియోగించుకొంటానని భారత రాజ్యాంగం మీద త్రికరణ శుద్ధిగాప్రమాణం చేసినాకునచ్చిన(అభ్యర్థికి) వ్యక్తికి నా ఓటు వేస్తాననిమీశ్రేయోభిలాషి గా తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరూ మీరు మీ ఓటుహక్కునువినియోగించుకోగలరనికోరుకుంటూ మీ ప్రజా గొంతుక స్టాప్ రిపోర్టర్ దేవేందర్ రెడ్డి.

## ఓటు హక్కు వినియోగించుకున్న రెవరెండ్ దుబ్బ డేవిడ్ రాజు



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ లో పోలింగ్ బూత్ లో ఓటు వేసి వచ్చిన వెంటనే దుబ్బ డేవిడ్ రాజు మాట్లాడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ భారత రాజ్యాంగము నాకు కల్పించినటువంటి ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా నిర్భయంగా నా ఓటు నేను వేయడం జరిగింది అని ఆయన తెలియజేస్తూ అదేవిధంగా భారత దేశ మరియు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటు హక్కును, వినియోగించుకోవాలని తెలియజేశారు రెవరెండ్ దుబ్బ డేవిడ్ రాజు

## ఓటు హక్కు వినియోగించుకున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు






ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడు

తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎలిగేడు మండలం, తన స్వగ్రామమైన శివపల్లి గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వస్తుందని అలాగే పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

## ఓటు వేద్దాం.. ఈ దేశపు తలరాతను మారుద్దాం



రోడ్డ కిష్టయ్య,విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ఓటు వేసేందుకు కుటుంబసభ్యులతో కలిసి రోడ్డ కిష్టయ్య,విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ బడంగ్పేట్ కు వెళ్లారు. శిశు మందిర్ స్కూలులోని పోలింగ్ కేంద్రంలో రోడ్డ కిష్టయ్య, విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అయన సతీమణి, కూడా ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం రోడ్డ కిష్టయ్య, విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ తన వేలిని మీడియాకి చూపించారు. ఆపై అక్కడి స్థానికులతో అయన మాట్లాడారు. తాను ఓటు వేశానని, అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రోడ్డ కిష్టయ్య, విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. 'వేలిపై సిరా చుక్క.. ఐదేళ్ల కోసం ఓటరు రాసే ఈ దేశపు తలరాత. ఓటు వేద్దాం.. ఈ దేశపు తలరాతను మారుద్దాం. కుటుంబ సభ్యులతో కలిసి బడంగ్పేట్ లో ఓటు వేసా. మీరూ ఓటు వేయండి' అని అయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# ఓటు సర్వ మానవాళి జీవితంలో ఒక భాగం

## ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి. బిక్షపతి

వలిగొండ మే 13 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని. గోపరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి. బిక్షపతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మాతృ దినోత్సవం సందర్భంగా తల్లితండ్రులతో మొక్క నాటించిన కొడుకు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం, గుండ్రపల్లి గ్రామానికి చెందిన వన ప్రేమికుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య తన కన్న తల్లిదండ్రులైన శ్రీమతి ఉప్పలమ్మ , చంద్రయ్య, చేతులమీదుగా తమ ఇంటి ఆవరణలో మామిడి మొక్కను పాటించారు తన తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు సమ్మయ్య ఎన్నో ఏళ్లుగా నిర్విరామంగా శ్రమిస్తూ కృషి పట్టుదలతో జిల్లా వ్యాప్తంగా పలు రకాల మొక్కలు ఎంతోమంది ప్రముఖులతో నాటించి ఈ సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ కొన్ని గొప్ప అవార్డులు వచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉందని నేటి సమాజానికి రాబోయే కాలానికి మంచి వాతావరణం అందించడానికి కృషి చేస్తూ ఎంతో మంది ప్రశంసలు పొందుతూ మా మనస్సుకు చాలా ఆనందాన్ని అందించాడని కన్న వారికి పుత్రుడు జన్మించినప్పుడు కాదు పుత్రుడిని పది మంది కొనియడినప్పుడే నిజమైన గౌరవం, సంతోషం మని ఆనందాన్ని వ్యక్తం చేశారు , జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రతి ఒక్క కుమారుడు గౌరవించలని తల్లిదండ్రులకు ఎంత చేసిన తక్కువే అంటూ ఈ రోజు మా అమ్మానాన్నల చేతులమీదుగా మాతృ దినోత్సవం సందర్భంగా మొక్క నాటించడం అదృష్టంగా భావిస్తున్నానని ఎందుకంటే వారు నాకు జన్మనిచ్చి తమ ఆశీస్సులు అందించి నేను ఇంత స్థాయికి రావడానికి ముఖ్య కారణ మని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు

## వలిగొండలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపి తరుణ్ జోషి.



భువనగిరి మే 13 ప్రజా గొంతుక ప్రతినిధి

రాచకొండ సిపి తరుణ్ జోషి యాదాద్రి జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. వలిగొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సమస్యాత్మకమైన. టేకుల సోమవారం గ్రామ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా. తగు చర్యలు తీసుకోవాలని సూచించారు 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు వలిగొండ ఎస్సై డి మహేందర్ పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు



ప్రజా గొంతుక మే 13 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు.విరామం లేకుండా మండలంలోని ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు కృషి చేశారు.వికలాంగులకు ,వృద్ధులకు తమ ఓటు వేసేందుకు పోలీస్ శాఖ తనవంతు కర్తవ్యం సక్రమంగా పూర్తి చేశారు. సహాయంగా వాలంటరీ నియమించి తగిన సదుపాయాలను ఓటర్లకు కల్పించారు.

## ప్రజాస్వామ్యం కలిపించిన హక్కు ఓటు. బాధ్యతయుతంగా వినియోగించుకున్న గ్రామ యువకులు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్యంలో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కలిపించిన

ఓటు హక్కును స్థానిక యువకులు వినియోగించుకున్నారని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి,జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది బానిసత్వం కాదు అది ఒక స్వేచ్ఛాయూతంగా కలిగిన ఒక వజ్రాయుధం అన్నారు.సమాజంలో ఉన్న ప్రతి యువత తమ అమూల్యమైన ఓటును ఎలాంటి ప్రలోబాలకు లొంగ కుండా వినియోగించుకున్నారు. ఓటు హక్కు మన తలరాతలు మార్చేదని మన భవిష్యత్తు నిర్ణయించె ప్రజాసేవకుడైన నాయకుడికి మద్దతు తెలిపి రాష్ట్ర దేశ అభివృద్ధిలో మన కర్తవ్యం నిర్వహించాలని అన్నారు.ఓటును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని అందుకే ఎంతో పని ఒత్తిడి ఉన్న తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని



పేర్కొన్నారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని సమ సమాజం నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని రాజ్యాంగం మనకు ఇచ్చిన ఒకే ఒక ఆయుధం ఓటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం,నాగని ఎల్లయ్య, కర్రె ప్రకాష్, నాగని ఆంజనేయులు, ఘంటసాల పెంటయ్య,దప్పు శ్రీనివాస్,మిద్దె భీమయ్య,వినోద్ కుమార్,కొమ్ము శ్రీను,బాలకృష్ణ,గాదె వెంకటేష్,భాను,మురళి,వెంకటేష్,చాపల గూడెం స్వామి అన్నా ట్రస్ట్ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## ఈసారి పెరిగిన ఓటింగ్ శాతం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మాములుగా ఓటేసే ఉత్సాహం అసెంబ్లీ ఎన్నికలకు ఉన్నంతగా లోకసభ ఎన్నికల్లో వుండదు. కానీ ఈసారి అందుకు భిన్నంగా మొన్నే 5 నెలల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటి కంటే కూడా ఎక్కువగా ఈసారి లోకసభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రజలు అత్యంత ఉత్సాహంగా పెద్దెత్తున పాల్గొనడం గమనార్హం. ఇక కారణాలు. ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రాబందుల్లా కాచుక్కూర్చున్న దేశద్రోహ.ధర్మద్రోహ శక్తుల్నుండి తమను కాడే వ్యక్తి కోసం ప్రజలు మండే ఎండల్ని లెక్కచేయకుండా ఓటింగ్ కేంద్రాల వైపు ప్రజలు పరుగెడుతున్నారు, మాములుగా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మధ్యాహ్నం ఒంటిగంట వరకు 40% పోలింగ్ అసలు జరుగదు, కానీ ఈసారి అదే లోకసభ ఎన్నికల్లో ఆ సమయానికి 40% పోలింగ్ కావడం అంత మామూలు విషయం కాదు, పోలింగ్ సరళి చూస్తుంటే, తెలంగాణా ప్రజ నరేంద్రుడి వెనకాల దన్నుగా వున్నారని తెల్సిపోతున్నది. ఇక ఈ లెక్కన సాయంత్రం పోలింగ్ ముగిసే 6 గంటల సమయానికి 60%ం సూచనలు ఎంతో స్పష్టంగా కనబడుతున్నాయ్.

## మండలంలో ప్రశాంతంగా పోలింగ్ ...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

మండలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ శివప్రసాద్ చర్యలు చేపట్టారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయమే ఓటర్లు బారులు తీరారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాశం వారి గూడెం గ్రామంలో తమ ఓటు వినియోగించుకున్నాడు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్..




ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ సోమవారం పరిశీలించారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు అడిషనల్ ఎస్పి వెంట గుర్రంపోడు ఎస్ఐ బి శివప్రసాద్ ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ.

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

**రామగుండం మేడిపల్లి ఎన్టీపీసీ లోని దీప్తి మహిళా సమితి భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నంబర్ -56 తన ఓటు హక్కు వినియోగించుకున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ.**



## పర్ణశాల సీతా రామయ్య కి మంగళహారతి మంత్రపుష్ప పూజ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్ణశాల దేవాలయంలో పునర్వసు నక్షత్ర సందర్భంగా మాస కళ్యాణ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, యూత్ ర ధారణ, తదుపరి కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, స్వామివారి అమ్మవారి యొక్క ప్రవర్లు, మహా సంకల్పం, మంగళాష్టకాలు, మధుపర్కాలు,జిలకర బెల్లం సమర్పణ, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, స్వామివారికి అమ్మవారికి ఆశీర్వచనం, తదుపరి మంగళహారతి మంత్రపుష్పం నిర్వహించడం జరిగింది,ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఇద్దరు దంపతులు వారి యొక్క గోత్రనామాలతో కళ్యాణం చేయించుకున్నారు,తదుపరిమాత్యాన్న ఆరాధన మహా నివేదన, కళ్యాణం సందర్భంగా విశేష ప్రసాదం భక్తులకి వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులు,అనిల్ కుమార్ ఉత్సవ అధికారి, ఆలయ ఇన్చార్జి ప్రసాద్,ఆలయ సిబ్బంది పాల్గొని నిర్వహించడం జరిగింది.

## ఓటును హక్కును వినియోగించుకున్న నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/

చౌటుప్పల్ మండల డి.నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్యంలో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కలిపించిన ఓటు హక్కును స్థానిక నాయకులు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది బానిసత్వం కాదు ఆది ఒక స్వేచ్ఛాయూతంగా కలిగిన ఒక వజ్రాయుధం అన్నారు.సమాజంలో ఉన్న ప్రతి యువత తమ అమూల్యమైన ఓటును ఎలాంటి ప్రలోబాలకు లొంగ కుండా వినియోగించుకున్నారు. ఓటు హక్కు మన తలరాతలు మార్చేదని మన భవిష్యత్తు నిర్ణయించె ప్రజాసేవకుడైన నాయకుడికి మద్దతు తెలిపి రాష్ట్ర దేశ అభివృద్ధిలో మన కర్తవ్యం నిర్వహించాలని అన్నారు.ఓటును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని అందుకే ఎంతో పని ఒత్తిడి ఉన్న తమ ఓటు హక్కును వినియోగించుకున్నామని పేర్కొన్నారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకొని సమ సమాజం నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని రాజ్యాంగం మనకు ఇచ్చిన ఒకే ఒక ఆయుధం ఓటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిమహా విష్ణువు చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్కాపురంనరసింహా,సురుగుశ్రీను, పన్నాలరాజురెడ్డి,చీమర్ల.లింగస్వామి,జమ్మల్లరాములు,బిట్టురాము,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపూర్ గ్రామంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారు ఓ చూపుడువేలు భవిష్యత్తును మారుస్తుందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.

పోలీస్ కమీషనరేట్ పరిధిలోని

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రశాంతమైన వాతావరణం లో పోలింగ్ నిర్వహణ.

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని మంథని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని లోని సింగరేణి ట్రైనింగ్ సెంటర్ (వి టి సి),

పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారం లోని స్కూల్, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ స్కూల్, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు సూచనలు చేశారు.

ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ,రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ అనేది ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గోడవలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలు అందరు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ పోలీస్ వారికీ సహకరించడం జరుగుతుంది. ప్రజలు అందరు వచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలి పోలీస్ సిబ్బంది వారికి భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అని సీపీ తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోసెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో సాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుంది, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అని సీపీ తెలిపారు.





సిపి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు గోదావరిఖని ఏసీపీ రమేష్ , జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ సీఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, రూరల్ సీఐ ఆఫ్జాలోద్దీన్ ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# సామాన్యుడిలా క్యూ లైన్ లో నిల్చోని ఓటు హక్కు వినియోగించుకున్న - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ పోలింగ్ సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సామాన్యుడిలా క్యూ లైన్ లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.




సోమవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో రంగంపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 79 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగాజరుగుతుందని, రంగంపల్లి పోలింగ్ కేంద్రంలో ఉన్న తన ఓటు హక్కును తాను బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని , ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.



మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ మానిటరింగ్

# ప్రక్రియను పరిశీలించిన...- పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావీష్ గుప్తా

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సందర్శించి వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ప్రక్రియను పరిశీలించారు

పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలు ద్వారా కంట్రోల్ రూమ్ లో మానిటరింగ్ చేస్తున్నామని కంట్రోల్ రూం నోడల్ అధికారి పరిశీలకులకు వివరించారు

పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని అధికారులు సాధారణ పరిశీలకులకు వివరించారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను తెలియజేస్తున్నామని అధికారులు తెలిపారు

అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరాంతర్యా కంట్రోల్ రూమ్ ను సందర్శించి సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి




డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరహరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు



ప్రజాగొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువనాయకుడు మడుపల్లి బోస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరావు అధిక మెజారిటీతో గెలవబోతున్నాడు అని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని బిఆర్ఎస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న శ్యాంసుందర్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపుర్ గ్రామంలో 69 బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్.భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఆయన ఓటును స్థానిక పోలింగ్ కేంద్రంలో వేయడం జరిగిందని అన్నారు.



## మర్రిగూడ మండలంలో 81.43 శాతం పోలింగ్



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

తెలంగాణలో భువనగిరి పార్లమెంటు ఎంపీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మర్రిగూడ మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలో 34 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 81.43 శాతం (24664) ఓట్లు నమోదు అయ్యాయి.

## బి ఎల్ ఓ పై చర్యలు తీసుకోవాలి

అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణం

ప్రజా గొంతుక న్యూస్/మంథని /మే 13

18వ లోక్ సభకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఓటర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన బి ఎల్ ఓ తీరుపట్ల ఓటర్లుఅసహనం వ్యక్తం చేశారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు తమ పేరు చూసి ఇవ్వాలని కోరగా మీ ఓటర్ స్లిప్పులు మీ ఇంటికి వచ్చాయి ఇక్కడ ఇవ్వడానికి ఏమీ లేవు అని చెప్పడంతో ఓటర్లు విస్తు పోయారు. 14 15 వార్డుల్లో చాలామంది ఓటర్లకు గుర్తింపు కార్డులు అందలేదు. ఈ విషయమే ప్రశ్నించి మా ఇంటి నెంబర్ మా పేరు చూసి స్లిప్పురాసివ్వమని అని అడుగుతే స్లిప్పులు లేవు ఏమి లేవు మీరు ఓటు వేస్తే వేయండి లేకుంటే వెళ్ళండి అని చెప్పడంతో కొందరు ఓటర్లు వెనుక తిరిగారు. అక్కడ ఉన్న విలేకరులు ఈ విషయమై ఆమెను ప్రశ్నించగా మీ డ్యూటీ మీరు చేసుకోండి మా డ్యూటీ మేం చేస్తున్నాం మాకు ఎవరు ఏమి చెప్పవలసిన అవసరం లేదు అని దుస్తుగా ప్రవర్తించిన తీరు పట్ల అక్కడ ఉన్న వారంతా అవాక్కయ్యారు. బూతు నెంబర్ 93 లో ఆర్పీగా, బి ఎల్ ఓ గా విధులు నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు కృతజ్ఞతలు




ప్రజా గొంతుక న్యూస్ /హుజూర్నగర్

నల్గొండ పార్లమెంట్ పరిధిలోని హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 222 బూత్ లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా 19వార్డు అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, సిపిఐ సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎల్లావుల రమేష్ లు మీడియాతో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి, పట్టుదలతో జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డిని నల్లగొండ పార్లమెంటు పరిధిలో భారీ మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ పార్లమెంటు లో భారీ మెజార్టీతో రఘువీర్ రెడ్డి గెలవబోతున్నారన్నారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని వివిద గ్రామలలోవృద్ధులు,మహిళలు,యువత, ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం నుండే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రజలు.ఎటువంటి ఆటంకం లేకుండ ఓటును వేశారు.ఈ యొక్క ఓటింగ్ లో యువత ఉత్సహంగా పాల్గొన్నారు.ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండ ముందు జాగ్రతలు తీసుకున్న ఎన్నికల ఆదికారులు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న...



- ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎలిగేడు మండలం, తన స్వగ్రామమైన శివపల్లి గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వస్తుందని అలాగే పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి సీతక్క



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 13: ములుగు మండలంలోని జగ్గన్న పేట గ్రామము లో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్రములో మాదిరిగానే దేశం లో ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు. అని కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూసే పార్టీలకు ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి. దేశములో ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారు. ప్రజలు గమనించాలనీ అన్నారు. దేశములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించా లని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల గ్రామ నాయ కులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు...

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు దాదాపు 40 పోలింగ్ బూతులలో 35274 ఉండగా సోమవారం సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో 40 పోలింగ్ బూతులలో దాదాపు 25279 ఓట్లు పోలవగా అందులో. 12811 మంది పురుషులు 12 468 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని మొత్తం మండలంలో 40 బూతుల్లో 71.66% ఓట్లు పోలైనట్టు అధికారులు తెలిపారు అదేవిధంగా రెండు గ్రామాలలో 171. 176 పోలింగ్ బూతులలో ఈవీఎంలు అర్ధగంటసేపు మొరాయించడంతో ఓటర్లకు కాస్త ఇబ్బంది కలిగింది వెంటనే అధికారులు స్పందించి మొరాయించిన ఈవీఎంలను తొలగించి వాటి స్థానంలో పనిచేసి ఈవీఎంలను సమకూర్చి ఓట్లు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు

అదేవిధంగా పొత్కపల్లి గ్రామంలో నేను సైతం ఓటు వేస్తానని ఓటు హక్కు వినియోగించుకున్న 80 సంవత్సరాల వృద్ధురాలు ఈ నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తాసిల్దార్ బి యాకన్న తో కలిసి కొలనూర్ గ్రామంలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు అనంతరం ఓట్లతో మాట్లాడి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు ఈ నేపథ్యంలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ గుంపుల గూడెం శానకొండ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళిని పరిశీలించి శాంతిభద్రతల పరిరక్షణ పరిశీలించారు అనంతరం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు



నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు

మండలంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి అన్ని చర్యలు తీసుకున్నారు అదేవిధంగా ఎన్నికల సరళిని పరిశీలించేందుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలు గ్రామాలలో పోలింగ్ బూత్లను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రతిమ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గం, పరిగి పట్టణ కేంద్రంలో,తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి సతీమణి కొప్పుల ప్రతిమ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ కి మంచి మెజారిటీ వస్తుందని అలాగే పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కొప్పుల గిరిజమ్మ కుటుంబ సభ్యులు



తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ సతీమణి గిరిజమ్మ తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి వారి సతీమణి వారి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పలువురికి చెరుకు రసం పంపిణీ



అందించిన సామాజిక నాయకుడు దాచేపల్లి నర్సింగరావు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

సుమారు 100 మందికి మానవత దృక్పథంతో సామాజిక నాయకుడు దాచేపల్లి నర్సింగరావు చెరుకు రసం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ చేయడం లోనే అసలైన సంతృప్తి ఉందని అన్నారు. పేదలకు అండగా నిలవడం, ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడైనా ముందు ఉంటానని తెలియజేశారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు మధ్యాహ్నం పూట సమయంలో అత్యవసర అయితే తప్ప నాలుగు గంటల వరకు ఎండకు తిరగవద్దని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రాజేశ్వర్, జంగిటి సిద్ధులు, ఉమాకాంతం పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గోవింద్ నాయక్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,దోమ మండల పరిధిలోని, దిర్సంపల్లి గ్రామంలో, బహుజన ముక్తి పార్టీ బి.ఎం.పి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగోవింద్ నాయక్ తన సొంత గ్రామం దిర్సంపల్లి గ్రామంలో,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.




## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి








ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, దోమ మండల పరిధిలోని శివ రెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా వారి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు,



కార్యకర్తలతో ,నాయకులతో కొమ్మూరి, ప్రశాంత్ రెడ్డి



ఆలింపూర్ గ్రామంలో నాయకులతో నూకల బాల్రెడ్డి

# కాంగ్రెస్ క్యాడర్ లో ఉత్సాహం

-గ్రామ గ్రామాన కార్యకర్తలను, నాయకులను కలిసిన మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

పోలింగ్ సమయంలో ప్రతి గ్రామాన నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి కలిసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఓటు వెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఓటు దేశ చరిత్రను మారుస్తుందని, కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు. చమల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యమని కార్యకర్తలకు, నాయకులకు ఉత్తేజపరిచారు. చమల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఎండి మసూద్ ,బాలకిషన్ గౌడ్, జిల్లా సందీప్, మాసపేట రవీందర్ రెడ్డి,జంగిటి నరేష్, దాచేపల్లి నర్సింగరావు, ఎద్దు హరీష్,



నారాయణపురం గ్రామంలో నాయకులతో నూకల బాల్రెడ్డి



బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎన్నికల అనంతరం

గుర్రపు బాలరాజు ,గంగరబోయిన మహేందర్ ,చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



గోపాల్ నగర్ గ్రామంలో నాయకులతో నూకల బాల్రెడ్డి

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



–కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకుని నేటితరం యువతకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ప్రాముఖ్యతను తెలిపే విధంగా స్ఫూర్తినిచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఈకే విద్యాలయం ఆవరణలో గల పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు లక్ష్మీదేవి పల్లెపల్లిలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం పార్లమెంటు బీఎస్పీ పార్టీ అభ్యర్థి ఎర్ర కామేష్ కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఆయన సతీమణితో కలిసి వెళ్లి ఓటు వేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లాలోని ములకలపల్లి మండలంలోని మదారంలో ఓటు వేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉన్నతపాఠశాలలో ఓటు వేశారు. ఇలా ప్రముఖ నాయకులు వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఇష్టంగా ఓటు వేయడం కనిపించింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తు ప్రజాస్వామ్యం వర్ధిల్లేవిధంగా ఓటు హక్కు వేసినట్టు స్పష్టమవుతుంది.

## మిత్రుల తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజావేదిక ఎడిటర్

నేలకొండపల్లి, మే 13






తన సొంత గ్రామమైన నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం నాడు తమ సొంత గ్రామం చెన్నారం లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, తన ఓటు హక్కును మిత్రులుమాజీ పీఏసీ ఎస్ చైర్మన్ చింత నిప్పు సైదులు, మంతెన వెంకటేశ్వరరావు, డీలర్ బట్టపోతుల కిరణ్ కుమార్, టింగులుకారు హరినాథ్, పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక తెలుగు దినపత్రిక ఎడిటర్ %ఽ% సీఈఓ. గంజికుంట్ల వెంకన్న, మాట్లాడుతూ, ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని ఓటు హక్కుని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఎన్నికల కమిషన్ భారతదేశంలో కూడా కఠిన నిబంధన పెట్టి ఓటు హక్కు అందరు వినియోగించుకునెల చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆగని ఎన్‌కౌంటర్లు



**-దండకారణ్యంలో ఆగని ఎన్‌కౌంటర్లు%-%**
**మరో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి**
**- ఛత్తీస్‌గఢ్‌లో 14 మంది మావోయిస్టుల అరెస్ట్**
**- పేలిన మందుపాతర, ఇద్దరు చిన్నారుల మృతి**

చర్ల మే 13 ( ప్రతినిధి):
రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా భమ్రాగఢ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి ఒక మహిళా మావోయిస్టు సహా ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఎదురు కాల్పులు జరిగిన ప్రదేశం ఇటు ఛత్తీస్‌గఢ్ అటు మహారాష్ట్ర సరిహద్దుగా పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. హతమైన మావోయిస్టుల్లో పెరమిలి దళం కమాండర్ వాసు కూడా ఉన్నట్టు సమాచారం.

14మంది మావోయిస్టుల అరెస్టు

ఛత్తీస్‌గఢ్, బీజాపూర్ జిల్లాలోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముట్వెండి, పిడియా అటవీ ప్రాంతంలో 14 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

పేలిన మందుపాతర

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నదికి అవతల ఉన్న బొడ్గా గ్రామంలో బీజీఎల్ (బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్) సెల్ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. గ్రామ సమీపంలోని పొలంలో పిల్లలు ఆడుకుంటూ యూబీజీఎల్‌పై పడటంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భైరంగఢ్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఘటన సమాచారం అందిందని, పరిశీలిస్తున్నామని జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లు గ్రామస్తులను తెచ్చి చంపేశారని, వారు మావోయిస్టులు కాదని పౌరసంఘాలు ఆరోపిస్తున్నాయి.